కథా నిలయం
శ్రీకాకుళం

# అనురాగప్రస్థారం

సృష్టిలో ఏ ఇద్దరూ ఒకలా వుండరు. అంతేకాదు— ఏ ఇద్దరి శీలము, ప్రవర్తనా, మనస్తత్వము వొకలావుండవు. సృష్టి వైచిత్ర్యమంటే ఇదేనేమో అనిపిస్తుంది. మానవ జాతిలో యింతటి వైవిధ్యమున్నప్పటికీ, మనుష్యుల్ని తెగల కిందా, జాతుల కిందా, కూటాల కిందా విడదీసి వారివారి ప్రవృత్తులను బట్టి ఫలానా తెగకి చెందిన వ్యక్తులుగా వర్ణించి అంతస్థు నిర్ణయించి విలువ కట్టి విడిచెయ్యడం సాధ్యమవుతోంది సాంఘిక చరిత్రకారులకి.

నియంత నెరుగుదుం; రౌడీ నెరుగుదుం; కానీ ఏ ఇద్దరు నియంతలూ వొకే రకం దౌర్జన్యకాండ కొనసాగించలేదు. ఏ ఇద్దరు రసికులు వొకే రకం ప్రణయకాండకు పూనుకో లేదు; ఏ ఇద్దరి వెఱ్ఱి వొకే పక్కీలో వ్యక్తమవదు. యే ఇద్దగు కవులూ, వొకేమాదిరి కావ్యం రచించలేదు. లోకంలో పెద్దమనుష్యులంతా ఒకే రకం పెద్దమనుషులేమో తెలియదుగాని, రౌడీలలో వున్న వైవిధ్యం ఇంకెవరి లోనూ లేదంటాడు షా. అయినా వీరందరూ వైఖరిని బట్టి, బుద్ధినిబట్టి తెగలుగా మనకి పరిచితులే. వైవిధ్యాలలో పోలికనీ, భిన్నత్వా

వాడూ ఆడదాన్ని నమ్మకూడదంటాడు. ఇం కెప్పుడూ తను ఇట్లా రాకూడదని నిశ్చయించుకొంది.

ఆ నెలంతా కొత్త కేస్ హడావిడిలో గడిపాడు ప్రసాద్ విద్యాసాగర్ ఆస్తిదావా పెద్ద వ్యవహారం. పెద్ద ప్లీడరు మాణిక్యాలరావు చేతిలో పడింది ఆ వ్యవహారం. మాణిక్యాలరావు దగ్గర ప్రసాద్ జూనియర్ గా పనిజేస్తున్నాడు. పార్టీలు ఆ సాయంత్రం ఊరెళుతుంటే సాగనంపడానికి తనూ స్టేషన్ కెళ్ళాడు.

సంధ్య కాటుకెట్టుకున్నట్లు చీకటి కమ్మింది. భూతద్దంలో చూసినట్లు ప్లాట్ ఫారంలైట్లు ఎబ్బెట్టుగా వున్నాయి. ఏదో బండి రావాలిట - మరో గంటకుగాని రైలు కదలదట. అటూ ఇటూ పచార్లుచేస్తున్నాడు ప్రసాద్. రిస్టువాచి చూశాడు. ఏడు దాటింది. ఇంకా నలభై నిమిషాలుంది. విద్యాసాగార్ తాలూకు జనం గార్డుపెట్టెముందు మూగారు. వారితో ప్రసంగిస్తున్నాడు. మరో పదినిమిషాలు గడిచింది. పేలిన తారాజువ్వలా ప్లాట్ ఫారంజనం రేగారు ఎందుకో - ఏమీ లేదు - వొకడు కదిత్తే అంతాకదలడమే. దాహంగా వుంది. కూల్ డ్రింక్స్ కోసం ఇంజన్ వైపు నడుస్తున్నాడు.

ఇంజన్ ఇవతల పెట్టెలో లేడీస్ కంపార్టుమెంటుంది. దీపం వెలుగులో శోభాసుందరి కళ్లు మెరుస్తున్నాయి.

"మీరా... మీరు!"

"ఆ. నేనే-మీరు!"

ఇద్దరూ నవ్వుతున్నారు.

నేను మీ రనుకున్నంత ప్రముఖ వ్యక్తినిగాను. నేనో గొప్ప సంగీత విద్వాంసుడుగా పేరుపడలేదు నా కేమీ ప్రాక్టీసు లేదు – కాస్తోకూస్తో పెద్దలిచ్చిన ఆస్తివుందిగావున బండి నడుస్తోంది – ఇంక తండ్రి నంటారా – సృష్టిచక్రం. దాన్ని కదిల్చింది మీరు. అది నిలిచిపోకుండావుండే భారం మీ మీదనేవుంది..."

"అమ్మో– అంత భారమే. నాకు మీ జీవితంలో స్థానం లేదు. వుండకూడని పరిస్థితి. చిన్నప్పుడు ఒక మేష్ట రనేవాడు. కోర్టు, హాస్పిటల్ – ఈ రెంటికి దూరంగావున్న వాళ్ళు ధన్యజీవులని. నా భర్తకి కోర్టు తప్పిందికాదు. నాకు హాస్పిటల్ తప్పిందికాదు. కదిలే చక్రంలో వేలు పెడితే, వేలు తెగడం, చక్రం విరగడం – రెండూ జరుగుతాయి. నేను రానన్నాను.రంగనాయకమ్మ చంపుకుతింటే కాదనలేక పొయ్యాను. వొచ్చి చూడమంది. పరీక్ష చేసాను కామాక్షిని. నిర్ధారణ అవగానే, ఎల్లాగో అయింది – నే నేదో అపచారం చేసినట్లు –పురుడు సమయంలో నే నిక్కడ వుండను. వుండ కూడదు"

"ఎందుకు ?"

"ఉంటే నేను రాకతప్పదు. ఏదన్నా జరిగిందంటే నే నేదో చేశాననే జనం ఎందరో వుంటారు సమాజంలో. ఇప్ప టికే నేనే మొగుణ్ని వదిలేశానని చెప్పుకొంటున్నాను. మా బాలయ్య అనేవాడు పెళ్ళి చెడిపోతే భార్యనీ, ప్రేమ చెడి పోతే భర్తనీ నిందిస్తుంది సంఘం – అని."

"మరి మీ జీవితం – ఎప్పుడూ ఇంతేనా!–"

